
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 314 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 314 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 30 September 2024 PAGES : 8 PRICE : 5/-

# అందుబాటులోకి బ్రాండెడ్ మద్యం

- కొత్త మద్యం దుకాణాల ఫీజులు, మార్గదర్శకాలు ఖరారు!
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు రిటైల్ విధానంలోనే అమ్మకాలు సాగనున్నాయి
- ఈ నూతన విదానం రెండేళ్ల కాలపరిమితిని కలిగి ఉంటుంది
- దీంతో రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం
- తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మధ్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ యోచన



**అమరావతి**

ఏపీ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ప్రకటనకు సిద్ధమైంది. అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయనుంది. పాత దుకాణాల్లో ఉన్న మద్యం నిల్వలను ప్రస్తుతం విక్రయిస్తున్నారు. గతంలో నిలిచిపోయిన బ్రాండెడ్ మద్యాన్ని తిరిగి అందుబాటులోకి తెస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు రిటైల్ విధానంలోనే అమ్మకాలు సాగనున్నాయి. ఇందు కోసం లైసెన్సు ఫీజులను ప్రభుత్వం ఖరారు చేసింది. నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. మద్యం ఆదాయ సామర్థ్యాన్ని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నూతన విదానం రెండేళ్ల కాలపరిమితిని కలిగి ఉంటుంది, దీంతో రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని 3,736 దుకాణాల్లో - మిగతా3లో



### చంద్రబాబు చేసిన తప్పుడు ఆరోపణ

# రుజువు కావాలి

- చంద్రబాబుకు ఆ ధైర్యం లేదు..
- తిరుమల లడ్డూ వివాదంపై సజ్జల కీలక వ్యాఖ్యలు
- ఒకవేళ చంద్రబాబు చెప్పినట్లు నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసి ఉంటే.. దాన్ని సప్లై చేసిన కంపెనీకి ఇచ్చిన షోకాజ్ నోటీసులో ఆ విషయం ఎందుకు లేదు
- జూలై 6, 12వ తేదీల్లో పంపిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా యానిమల్ ఫ్యాట్ ప్రస్తావనే లేదు

**అమరావతి**

ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డూపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఆయన ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆ నెయ్యిలో 99.5% ఎక్కువ శాతం మిల్క్ ఫ్యాట్ ఉందని మీ రిపోర్టులే చెబుతుంటే అందులో యానిమల్ ఫాట్ ఉండే అవకాశం ఎక్కడుందని ఏపీ సీఎం చంద్రబాబును సజ్జల ప్రశ్నించారు. ఒకవేళ చంద్రబాబు చెప్పినట్లు నెయ్యిలో - మిగతా3లో



### వరద సాయం

# పట్టని కేంద్రం

- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ
- 'కేంద్రం చేసిందేమీ లేదు
- ఉత్తర బెంగాల్ మొత్తం జలదిగ్బంధంలో ఉంది
- ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తారు, ఆ తర్వాత కనిపించరు



### నేపాల్‌లో వరదలు..

# 112 మంది మృతి

- మరో 68 మంది గల్లంతయ్యారని అధికారుల వెల్లడి
- 54 ఏళ్ల తర్వాత రికార్డు వర్షపాతం నమోదు
- ఖాట్మండులో ఉప్పొంగుతున్న నదులు, ఇళ్లల్లోకి వరద

### జగన్ పాలనలోనే

# ఏపీకి ఎక్కువ నష్టం

- మంత్రి నిమ్మల సంచలన వ్యాఖ్యలు
- గత టీడీపీ ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసింది
- టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను పూర్తి చేయకుండా.. వైసీపీ ప్రభుత్వంలో ఆ ఇళ్లకు రంగులు వేశారు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారు
- ఇళ్లను తాకట్టు పెట్టిన ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడి నెత్తిమీద ఐదారు లక్షల అప్పు పెట్టి దగా చేసింది



**అమరావతి**

రాష్ట్ర విభజన కంటే కూడా జగన్ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో పర్యటించిన ఆయన ఎన్టీఆర్ టిడ్కో గృహాలను పరిశీలించారు. అనంతరం నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. పేదల కల నెరవేరాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు గతంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను పూర్తి చేయకుండా.. వైసీపీ ప్రభుత్వంలో ఆ ఇళ్లకు రంగులు వేశారని - మిగతా3లో



# అలా చేసుంటే.. పాక్‌కు పెద్ద ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేవాళ్లం

- ''మనం మిత్రులను మార్చగలం కానీ పొరుగువారిని మార్చలేం
- జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఉస్తుంటే, పాకిస్థాన్ మాత్రం చాలాకాలంగా ఆర్థిక సాయాన్ని దుర్వినియోగం చేస్తోంది
- సొంతగడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీని నడిపేందుకు ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ డబ్బులు కోరుతోంది
- ''టెర్రరిజంపై ఎప్పుడు విచారణ జరిపినా అందులో పాక్ ప్రమేయం కనబడుతూనే ఉంది

### పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దాం..

# నేతన్నలను ఆదరిద్దాం

- రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట
- చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలి'
- హోంమంత్రి వంగలపూడి అనిత



### ఏఆర్ డెయిరీపై

# విచారణ జరుపుతాం

- లడ్డూ వ్యవహారంలో మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నాం
- సిట్ చీఫ్ సర్వశ్రేష్ట త్రిపాఠి
- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం
- సిట్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం
- గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ దర్యాప్తు
- తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం.. సిట్ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**తిరుమల**

తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. తిరుపతి పోలీసు అతిథి గృహంలో ఆదివారం మరోసారి సిట్ సభ్యులు సమావేశమయ్యారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశంపై లోతైన విచారణ చేస్తామని ఈ సందర్భంగా సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసు సిట్‌కు బదిలీ అయ్యిందని - మిగతా3లో

# జగన్ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. రంగులు వేయడంలో చూపిన శ్రద్ధ.. పెండింగ్‌లో ఉన్న 20 శాతం పనులు పూర్తి చేయడంలో పెట్టలేదని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో పూర్తయిన టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి 5 వేల కోట్ల రూపాయలను అప్పటి సీఎం జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి నిమ్మల విమర్శించారు. ఇళ్లను తాకట్టు పెట్టిన ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడి నెత్తిమీద ఐదారు లక్షల అప్పు పెట్టి దగా చేసిందని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను అప్పగించకుండానే పేదలు, మహిళలపై గత వైసీపీ ప్రభుత్వం కక్ష సాధించిందని అన్నారు. టిడ్కో ఇళ్లకు పునర్వైభవం తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అతి త్వరలో ఇళ్లను అందజేస్తామని పేర్కొన్నారు. ప్రపంచస్థాయిలో మళ్లీ అమరావతిని నిలబెట్టేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని వెల్లడించారు.

**జగన్ పాలన వల్ల ఏపీకి ఎక్కువ నష్టం: మంత్రి**



రామానాయుడు

మరోవైపు... రాష్ట్ర విభజన కంటే జగన్ పాలన వల్ల ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. 2014–19 ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలో టిడ్కో ఇళ్లను మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...పేదల కల నెరవేరాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

**వైసీపీ ప్రభుత్వంలో రంగులు వేశారు..**

టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను పూర్తి చేయకుండా.. వైసీపీ ప్రభుత్వంలో ఆ ఇళ్లకు రంగులు వేశారని విమర్శించారు. ఐదేళ్ల పాటు జగన్ పాలనలో ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేశామని అన్నారు. టిడ్కో ఇళ్లకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. ఇళ్ల లబ్ధిదారులను బలవంతంగా రుణగ్రస్తులను చేశారని చెప్పారు. పది శాతం పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అతి త్వరలో ఇళ్లను అందజేస్తామని తెలిపారు. ఒక్క పాలకొల్లులోనే రూ.150 కోట్లు ఇళ్లను తాకట్టుపెట్టి ఆ నిధులను మాజీ సీఎం జగన్ పక్క దారి పట్టించారని విమర్శించారు. ప్రపంచ స్థాయిలో మళ్లీ అమరావతిని తిరిగి నిలబెట్టేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# వర్మకు ఫస్ట్ లిస్ట్‌లో ప్లేస్ ఎక్కడ

**కాకినాడ :** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. నామినేటెడ్ పదవుల కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 99 మందితో తొలి నామినేటెడ్ పదవుల జాబితాను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో బీసీ, ఎస్సీ, మైనార్టీ ఎస్టీలకు పెద్దపీట వేసినట్లుగా ప్రకటించారు. ఉమ్మడి జిల్లా నుంచి ఏడు కార్పొరేషన్లల్లో 14 మందికి తొలి జాబితాలో అవకాశం కల్పించారు. అందులో జనసేనకు ఒక కార్పొరేషన్ చైర్మన్, నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లు పదవులు దక్కాయి. టీడీపీకి ఎనిమిది డైరెక్టర్ పదవులు దక్కాయి. బీజేపీ ఒక డైరెక్టర్ పదవి దక్కింది. అందులో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా.. కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన జనసేన నేత తోట మెహర్ సీతారామ సుధీర్‌కు కేటాయించారు. పౌరసరఫరాల సంస్థలో డైరెక్టర్లుగా పెద్దాపురానికి చెందిన బీజేపీ నాయకురాలు తుమ్మల పద్మజ, ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకులు మోకా ఆనందసాగర్, కాకినాడ సిటీకి చెందిన జనసేన నాయకురాలు కడలి ఈశ్వరికి నియమించారు. పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత హరి కిషోర్, రాజమండ్రి రూరల్‌కి చెందిన టీడీపీ నేత ఎం. శివ సత్య ప్రసాద్, పిఠాపురానికి చెందిన టీడీపీ నేత తాడే సత్యనారాయణ, పిఠాపురానికి చెందిన జనసేన నేత సూరిశెట్టి నాగకృష్ణను నియమించారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నేత ఎర్రా వేణుగోపాల్ రెడ్డికి పదవి దక్కింది. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో రాజమండ్రి సిటీకి చెందిన టీడీపీ నాయకుడు వాసిరెడ్డి రాంబాబు, జనసేనకు చెందిన గంటా స్వరూప దేవికి, ఏపీ మార్క్ ఫెడ్‌లో డైరెక్టర్‌గా రాజోలుకు చెందిన జనసేన నేత గుండుబోగుల నరసింహారావుకు, స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమలాపురం టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరికి, రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్ సభ్యులుగా ముమ్మిడివరానికి చెందిన టీడీపీ నాయకుడు నాగిడి నాగేశ్వరరావులకు అవకాశం దక్కింది. ఎప్పటి నుంచో పదవులను ఆశిస్తున్న ఆశావహులకు మొదటి జాబితాలో అవకాశం దక్కకపోవడంతో నిరాశ చెందారు. ప్రధానంగా గడచిన ఎన్నికల్లో టికెట్ ఆశించి, పొత్తుల వల్ల త్యాగం చేసిన వారికి భంగపాటు తప్పలేదు. వాస్తవానికి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కొందరు మంతనాలు ప్రారంభించారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ ప్రతిపాదనలను వారి ముందు ఉంచారు. మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నాయకులు నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నించారు. మొదటి విడతలో కీలక కార్పొరేషన్ల పదవులను ప్రకటించినా పలువురికి అవకాశం రాలేదు. ఇందులో టీడీపీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మెట్ట ప్రాంతానికి చెందిన జ్యోతుల నవీన్ కాకినాడ ఎంపీ సీటుని ఆశించారు. కానీ పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఎదురు చూసినా నిరాశ ఎదురైంది. అయితే ఆయనకు డీసీసీబీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం కోసం శ్రమించిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ.. మొదటి నుంచీ కీలక పదవి ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక జరిగింది. అందులో ఒకటి టీడీపీ, మరొకటి జనసేనకు వెళ్లాయి. అయితే చంద్రబాబు హామీ ఇచ్చిన నేపథ్యంలో అప్పుడే అందరూ పిఠాపురం వర్మకు టీడీపీ తరపున ఎమ్మెల్సీ టిక్కెట్టు ఇస్తారని అనుకున్నారు. కానీ.. టీడీపీ తరపున సీ.రామచంద్రయ్యకు ఇచ్చి, వర్మకు మొండి చెయ్యి చూపించారు. ఇప్పుడు ఏదొక కార్పొరేషన్ చైర్మన్ పదవి అయినా దక్కుతుందని ఎదురు చూసినా ఈసారీ కూడా నిరాశ తప్పలేదు. అలాగే ఇదే నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నేత అల్లుమల్లు విజయకుమార్, జనసేన సీనియర్ నాయకుడు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు నామినేటెడ్ పదవులను ఆశించారు. కానీ దక్కలేదు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ, పిల్లి అనంతలక్ష్మి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు కూడా కార్పొరేషన్ పదవిని ఆశించి నిరాశ చెందారు. కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి ముత్తా గోపాలకృష్ణ మాజీ మంత్రిగా పని చేశారు. ఆ ఆయన కుమారుడు ముత్తా నవీన్ జనసేన సీనియర్ నాయకునిగా పని చేస్తున్నారు. ఆయన కూడా నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూశారు. ప్రముఖ కాంట్రాక్టర్ జి.చంద్రమౌళి, మాజీ టీడీపీ కార్పొరేటర్లు తుమ్మల రమేష్, బాలాజీ, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు కత్తిపూడి బాబీలు పదవులు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. పెద్దాపురం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల బాబు (రామస్వామి) కూడా ఎమ్మెల్సీ వస్తుందనే ఆశతో తొలుత ఉన్నారు. కానీ టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన మొదటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన తరపున హరి ప్రసాద్‌ను ఆ పార్టీ రంగంలో దింపింది. దీంతో ఎమ్మెల్సీ పదవి ఆశించిన తుమ్మల బాబు భంగపాటు పడ్డారు. ఆ తరువాత కనీసం కార్పొరేషన్ పదవి అయిన వస్తుందని ఆశించారు. కానీ ఆ పదవి దక్కకపోవడంతో ఆయన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురంలో అసలు బలమే లేని బీజేపీకి కార్పొరేషన్‌లో స్థానం కల్పించారు. ఈ నియోజకవర్గంలో టీడీపీకి పదవులు ఉన్నాయి. ఏమీ లేని బీజేపీకి పదవులు ఉన్నాయి. కానీ బలమైన జనసేనకు మాత్రం ఒక్క పదవి కూడా లేదు. దీంతో జనసేన శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకంటే పొత్తులో భాగంగా ఎమ్మెల్యే టిక్కెట్టు రాకపోయినప్పటీ, పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ, ఏ కార్యక్రమం జరిగినా అక్కడికి పెద్దాపురం నుంచి బస్సులు పెట్టి జానాన్ని తీసుకెళ్లేవారు. అలాంటి తుమ్మల బాబుకు కార్పొరేషన్‌లో కూడా స్థానం దక్కకపోవడంతో జనసైనికులు ఆగ్రహంగా ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి సిటీ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత గన్ని కృష్ణ, జనసేన నాయకుడు అనుశ్రీ సత్యనారాయణ, నిడదవోలు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శ్రీనివాస నాయుడు, కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి జవహర్, రాజానగరం నియోజకవర్గం నుంచి సీనియర్ టీడీపీ నేత ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం నియోజకవర్గం నుంచి మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ టీడీపీ నేత నామినేటెడ్ పదవులను ఆశించి భంగపడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, పి.గన్నవరం నియోజవర్గం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు సిరిగినీడి వెంకటేశ్వరరావు, రాజోలు నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు గెద్దం మహాలక్ష్మి ప్రసాద్, రాపాక రమేష్, రామచంద్రాపురం నుంచి మాజీ ఆర్టీసీ జిల్లా రీజినల్ చైర్మన్ గా పనిచేసిన టీడీపీ నేత పితాని బాలకృష్ణ, జనసేన నుంచి కె.చంద్రశేఖర్, కొత్తపేట నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, మండపేట జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ లీలా కృష్ణ తదితరులు పోస్టులను ఆశించినా ఈ సారి నిరాశ తప్పలేదు. ప్రస్తుతం వివిధ కార్పోరేషన్ల పదవులను మాత్రమే ప్రకటించిన నేపథ్యంలో ఇంకా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఆలయ కమిటీలు, కౌడా చైర్మన్, డైరెక్టర్లు, టీటీడీ ట్రస్టు బోర్డు సభ్యులు, జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్లు, డీసీసీబి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీపాద శ్రీవల్లభ గుడి, శ్రీ సంస్థాన సత్రం.. ఇలా పలు పదవులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ సారైనా అవకాశం దక్కించుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు.

# టీటీడీకి పలాస జీడిపప్పు...

**శ్రీకాకుళం :** రాష్ట్రంలో ఒకపక్క శ్రీవారి మహా ప్రసాదం తిరుపతి లడ్డూపై వివాదం జరుగుతోంది. మరోవైపు తిరుపతి లడ్డూ తయారీ నిర్విరామంగా జరుగుతోంది. ఈ క్రమంలో లడ్డూ తయారీలో వినియోగించే జీడిపప్పును పలాస నుంచి తరలిస్తున్నారు. తిరుమలలో స్వామి వారిని దర్శించుకునే భక్తులు శ్రీవారి లడ్డూ మహా ప్రసాదంగా భావిస్తారు. తిరుమల వచ్చిన శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులు లడ్డూ ప్రసాదాన్ని తీసుకుంటారు. తమ వారి కోసం దానిని తీసుకెళుతుంటారు. టీటీడీ వేసిన బిడ్ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు చెందిన ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ దక్కించుకుంది. స్వామి వారి దయ వల్లే ఈ బిడ్ తమకు దక్కిందని ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ అధినేత సంతోష్‌కుమార్ తెలిపారు. శ్రీవారి లడ్డూ తయారీకి 30 టన్నుల జీడిపప్పును ఎస్ఎస్ఎస్ ఆగ్రో ప్రోడక్ట్స్ బుధవారం పంపింది. దీంతో 50 ఏళ్ల తరువాత మళ్లీ తొలిసారి పలాస నుంచి శ్రీవారి లడ్డుకి జీడిపప్పు పంపుతున్నారు. పలాస నుంచి తిరుమల వెళ్లే 30 టన్నుల జీడిపప్పు వాహనానికి మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ప్రత్యేక పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీ కోసం ఇక నుంచి నాణ్యమైన



జీడిపప్పు పలాస నుంచి వెళ్తుందని రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ ఐదేళ్ల అక్రమ పాలనలో నాణ్యత లేని జీడిపప్పు వినియోగించారని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నాణ్యమైన, రుచికరమైన లడ్డూ తయారీకి అనుగుణంగా పలాస ప్రాంతం నుంచి సరఫరా చేయనున్న జీడిపప్పు వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని, మా ప్రాంతం జీడిపప్పు తిరుమల ప్రసాదంలో వాడడంపై ఆ ప్రాంత వాసిగా ఎంతో గర్వపడుతున్నానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.

## అందుబాటులోకి బ్రాండెడ్ మద్యం

-మొదటిపేజీ తరువాయి

గీత కులాలకు 10% అంటే 340 దుకాణాల కేటాయింపు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మధ్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. బ్రాండెడ్ మద్యం అమ్మకాలు ఇదే సమయంలో చీప్ లిక్కర్ క్వార్టర్ సీసా ధరలు తెలంగాణలో రూ.140, కర్ణాటకలో రూ.80, తమిళనాడులో రూ.90, ఒడిశాలో రూ.90గా ఉన్నందున వాటి సగటును పరిగణనలోకి తీసుకుని ఏపీలో క్వార్టర్ రూ.99గా ఉండాలని నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కొత్తగా పుట్టుకొచ్చిన బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో గతంలో ఉన్న పాపులర్ బ్రాండ్లను ప్రవేశపెట్టనుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి అనుమతివ్వనుంది. లైసెన్సు ఫీజులు మద్యం దుకాణాలకు సంబంధించి ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వనున్నారు. ఇప్పటివరకు ఉన్న దుకాణాలను రద్దుచేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదల అనంతరం దరఖాస్తులను ఆహ్వానిం చనున్నారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉంటుంది. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చే అవకాశం లేదు. అదేవిధంగా ఒకరు ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. జనాభా ప్రాతిపదికన వైన్‌షాపులను నాలుగు కేటగిరీలుగా విభజించారు. పదివేలు జనాభా ఉన్న చోట రూ.50 లక్షలు, 10 వేల నుంచి 50 వేలు ఉన్న చోట రూ.55లక్షలు, 50 వేల నుంచి 5 లక్షలు జనాభా వరకు రూ.65 లక్షలు, 5 లక్షలకుపైన ఉన్నచోట రూ.85 లక్షలు లైసెన్స్ ఫీజుగా నిర్ణ యించారు.

## చంద్రబాబు చేసిన తప్పుడు ఆరోపణ రుజువు కావాలి

-మొదటిపేజీ తరువాయి

జంతువుల కొవ్వు కలిసి ఉంటే.. దాన్ని సప్లై చేసిన కంపెనీకి ఇచ్చిన షోకాజ్ నోటీసులో ఆ విషయం ఎందుకు లేదని నిలదీశారు. జూలై 6, 12వ తేదీల్లో పంపిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా యానిమల్ ఫ్యాట్ ప్రస్తావనే లేదని స్పష్టం చేశారు. జంతువుల కొవ్వు కలిపిన ఆధారాలు ఉన్నందువల్లే సప్లయర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నామని ఆ నోటీసులో ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.

చంద్రబాబు చేసిన తప్పుడు ఆరోపణ రుజువు కావాలని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. దానికోసమే టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిల్ వేశారని చెప్పారు. నిజంగా జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసిందనే రుజువులు ఉంటే సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో విచారణ జరపాలని కూటమి ప్రభుత్వం నుంచి అఫిడవిట్ వేయాల్సిందని అన్నారు. ఆధారాలు, ధైర్యం లేదు కాబట్టే చంద్రబాబు సిట్ విచారణ అని అంటున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పడానికి ముందే తాను విచారణ మొదలుపెట్టానని చెప్పుకోవడానికే చంద్రబాబు సిట్ వేశారని విమర్శించారు.

## ఏఆర్ డెయిరీపై విచారణ జరుపుతాం




-మొదటిపేజీ తరువాయి

సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీపై విచారణ జరుపుతామని పేర్కొన్నారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన అందరినీ విచారిస్తామని చెప్పారు. నివేదిక సమర్పించడానికి ఎలాంటి కాలపరిమితి లేదని అన్నారు.

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంలో సిట్ రెండో రోజు కూడా విచారణ షురూ చేసింది. తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్ సభ్యులు మరోసారి సమావేశం అయ్యారు. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలోని సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించాలని నిర్ణయించారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ వెంకటరావు నేతృత్వంలో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు. విచారణలో భాగంగా... సిట్ అధికారులు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను పరిశీలించారు. టీటీడీ బోర్డు దగ్గర్నుంచి, ఇతర అధికారులు, సిబ్బంది పాత్ర వరకు సమగ్రంగా దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. సిట్ అధికారుల్లోని ఓ బృందం తమిళనాడులోని దుండిగల్ వెళ్లి, టీటీడీకి నెయ్యి సరఫరా చేసే ఏఆర్ ఫుడ్స్ సంస్థను పరిశీలించనుంది. మరో బృందం తిరుమలలోని లడ్డూ పోటు, విక్రయ బృందాలను, లడ్డూ తయారీకి ఉపయోగించే ముడిసరుకులను పరిశీలించనుంది. లడ్డూ తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. మరో బృందం టీటీడీ పరిపాలనా భవనంలో విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, సరఫరా అంశాల్లో టీటీడీ, ఏఆర్ ఫుడ్స్ డెయిరీ మధ్య జరిగిన ఒప్పందాలను పరిశీలించనుంది.

కాగా, ఇవాళ పోలీస్ గెస్ట్ హౌస్ లో భేటీ అనంతరం సిట్ అధికారులు టీటీడీ ఈవో జె.శ్యామలరావును కలిశారు. తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఈ సమావేశం జరిగింది. అనంతరం, సిట్ చీఫ్ సర్వశ్రేష్ట త్రిపాఠి మీడియాతో మాట్లాడారు. లడ్డూలో ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు చేస్తామని చెప్పారు. దీనిపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును సిట్ కు బదిలీ చేస్తున్నట్టు తెలిపారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ ఫుడ్స్ డెయిరీపై విచారణ చేపడతామని వెల్లడించారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణలో పాలుపంచుకుంటారని ఐజీ వివరించారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, దీనిపై నివేదిక సమర్పించడానికి కాలపరిమితి ఏమీ లేదని స్పష్టం చేశారు.

## పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దాం.. నేతన్నలను ఆదరిద్దాం





**అమరావతి:** పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దామని..నేతన్నలను ఆదరిద్దామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నారా భువనేశ్వరి పిలుపు మేరకు చేనేతలకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరించాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు.

ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత ఇవాళ(ఆదివారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ... ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు.

ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి..రక్తంతో రంగులు అద్దుతూ చెమటోడ్చే చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలని కోరారు. 'మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలి' అని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



# మీరూ...జనసేనలోకి వెళ్తారా...!

## ఓ జడ్పీటిసి భర్తను ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 29)**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు మీరు జనసేనలోకి వెళ్ళారా అని కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గంలోని ఓ జడ్పీటిసి భర్తను అడగడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మీ నేత బాలినేని పార్టీ మారాడు కదా మీరు కూడా వెళ్ళారని అనుకున్నానని వ్యంగోక్తులు విసిరాడని వైసీపీలో చర్చ సాగుతోంది. కనిగిరి అసమ్మతి నాయకులు తన పై దుష్ప్రచారం చేశారని, మీకు బాలినేని వత్తాసుగా నిలిచి తనకు టిక్కెట్ రాకుండా చేయడం వల్ల వైసీపీ అధినేత జగన్ ఓ సీటు కోల్పోయాడని బుర్రా అనడం గమనార్హం. వైసీపీ పాలనలో కనిగిరిలో బాలినేని హవా నడిచింది. అప్పటి ఎమ్మెల్యే బుర్రా రాజకీయాన్ని వ్యాపారంగా చేయడం, ఏకపక్ష నిర్ణయాలతో ఇష్టానుసారంగా వ్యవహరించడం తన సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో బుర్రా పై వైసీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. కనిగిరిలో రాజకీయాన్ని వ్యాపారం చేయడంతో వైసీపీ తీవ్రంగా దెబ్బతిన్నది. ప్రస్తుతం కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జిగా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ అక్కడ పార్టీ కార్యక్రమాల్లో నామమాత్రంగా పాల్గొని కనిగిరిలో తిష్టవేస్తున్నారు. కందుకూరులో వైసీపీ నుండి వచ్చే ఎన్నికల్లోనైనా గెలవడం అసాధ్యమని భావించిన బుర్రా కనిగిరి పై తిరిగి కన్నేశాడని ఆయన అనుచరులు అంటున్నారు. 2026 నుండి బుర్రానే కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి అంటూ అటు ఆయన ముఖ్య అనుచరులు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రస్తుత కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి ఆర్ధికంగా తట్టుకోలేడని, బుర్రా అయితే ఎంతైనా ఖర్చు చేయగలడని ఆయన అనుచరులు అంటున్నారు.

**బూచేపల్లికీ గిట్టని బుర్రా :** ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులుగా దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నియమించారు. జిల్లా బాధ్యతలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇంకా తీసుకోలేదు. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తారని వైసీపీ నాయకులు అంటున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కనిగిరి నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా అప్పటి ఎమ్మెల్యే బుర్రా అడుగడుగునా అడ్డుకున్నారు. పీసీపల్లి మండలం పెద్ద ఇర్లపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ కార్యక్రమం నిర్వహించేందుకు స్థానిక జడ్పీటిసి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మను ఆహ్వానించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ వస్తున్నారు మీరు కూడా రావాలని అప్పటి ఎమ్మెల్యే బుర్రాను జడ్పీటిసి భర్త ఓకె రెడ్డి ఆహ్వానించారు. కనిగిరి నియోజకవర్గంకు తన అనుమతి లేకుండా జడ్పీ ఛైర్‌పర్సన్ రావడానికి వీల్లేదని కార్యక్రమాన్ని రద్దు చేయాలని బుర్రా వైసీపీ నేతలను హెచ్చరించడంతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు. కానీ వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి అప్పటి ఎమ్మెల్యే బుర్రాను సైతం లెక్కచేయకుండా జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను ఆహ్వానించి కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి వైసీపీ అసమ్మతి వర్గానికి నాయకత్వం వహించిన జడ్పీటిసిలు గుంటక, దద్దాలలు బుర్రా పై పోరాటం చేసి టిక్కెట్ తెచ్చుకోవడంలో సఫలీకృతులయ్యారు. దద్దాల ఆర్థికంగా తట్టుకోలేడని వైసీపీలోని ఓ వర్గం ద్వారా ప్రచారం చేయించిన బుర్రా కనిగిరి పై తిరిగి ఆశలు పెట్టుకుంటున్నారు. మొన్నటి వరకు మాజీ మంత్రి బాలినేని బుర్రాను తీవ్రంగా అడ్డుకున్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సైతం బుర్రా పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. కనిగిరి నియోజకవర్గంలో వైసీపీలోని వర్గ పోరుకు మళ్ళీ జీవంపోసేనా అన్న చర్చ జోరుగా సాగుతోంది.

# గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 29)**

గిరిజనుల అభివృధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు , జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమానికి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ భవన్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన అతిధులను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా ప్రభుత్వం ఒకటో తేదీ గుర్తుండేలా ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ ఒకటో తేదీన పెన్షన్ అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందువల్లనే 50 సంవత్సరాలకే పింఛన్ ఇచ్చే పథకాన్ని గతంలో ప్రారంభించారన్నారు. ట్రైకార్ రుణాలను వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పునరుద్ధరించి గిరిజనులందరినీ ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గృహనిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందన్నారు. డిఎస్సీ కోసం శిక్షణ పొందే 5 వేల మంది ఎస్సీ, ఎస్టీల అభ్యర్థులకు ఉచితంగా వసతి కల్పించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రజల శ్రేయస్సు, అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయులను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. అఖిల భారత గిరిజన



4

# హైకోర్టు ఉత్తర్వులతో అక్రమ కట్టడం కూల్చివేత

## ఆక్రమణదారులు ఎవరైనా చర్యలు తప్పవు
## కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 29)**

పొదిలి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 687-1,1307-2,1308-4, 1311-2,1309-3,4, 1310-1,2,4 లలో గల య.22.84సెంట్లు ఒకే కుటుంబం ఆక్రమణలో ఉండగా హైకోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్ పర్యవేక్షణలో పొదిలి తహశీల్దార్ కృష్ణారెడ్డి సమక్షంలో రెవెన్యూ సిబ్బంది ఆదివారం అక్రమ (తరువాయి 4లో...)

# ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)**

ఒంగోలు గద్దలగుంట లోని రామాలయం ప్రాంగణంలో గద్దలగుంట రిటైర్డ్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు , కీళ్లవ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన గద్దలగుంట (తరువాయి 4లో...)




# బోగస్ సదరం ధ్రువీకరణలతో దివ్యాంగ పింఛన్లు...!

## - అర్హత లేకున్నా పెద్ద ఎత్తున జారీ - డాక్టర్లతో మధ్యవర్తిత్వం నడిపిన దళారులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇంచార్జి, సెప్టెంబర్ 29)**

దివ్యాంగుల పింఛను అర్హతకు 'సదరం' ధ్రువీకరణ పత్రమే ప్రామాణికం. ఆ పత్రంలో వైకల్యశాతం ఆధారంగా ప్రభుత్వం పింఛను మంజూరు చేస్తుంది. గత ప్రభుత్వం హయాంలో ఈ పత్రాల జారీలో అవకతవకలు జరిగాయి. రూ.10-30వేలు తీసుకుని చాలాచోట్ల డాక్టర్లు ధ్రువ పత్రాలు ఇచ్చేశారు. కొన్నిచోట్ల బేరసారాలకు మధ్యవర్తులు వెలిశారు. ఇప్పుడు దివ్యాంగ పింఛను రూ.6వేలకు పెరగడంతో లంచం రూ.40-50వేలకు పెరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సమీక్షలో సదరం ధ్రువీకరణ పత్రాల్లో అవకతవకలు అరికట్టాలని ఆదేశించినా... దళారులు, డాక్టర్లు తగ్గడం లేదు.గత ప్రభుత్వ హయాం నుంచి ప్రస్తుతం భారీగా దొంగ పింఛన్లు పుట్టుకొచ్చాయి. ఆధార్ కార్డులో వయసు మార్చి కొందరు, మార్కాపురం జిల్లా వైద్యశాలల్లో భారీగా మామూళ్లు ఇచ్చి సదరమ్ సర్టిఫికెట్లు పొంది మరికొందరు.. ఇలా అనర్హులు వృద్ధాప్య, విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు పొందుతున్నారు. ఒక్క మార్కాపురం లోనే ఇలాంటి వారు 4వేల మందికిపైగా ఉన్నట్లు సమాచారం. మార్కాపురం, యర్రగొండపాలెం కేంద్రంగా ఆధార్‌సెంటర్లలో ఆధార్ కార్డుల్లో వయసు మార్చారు. తద్వారా 40ఏళ్ల వయసు ఉన్న అనర్హులు యథేచ్ఛగా పింఛన్లు పొందుతున్నారు. ఆధార్ నిర్వాహకులు వారి నుంచి రూ.5వేలు వసూలు చేసి వయసు మారుస్తున్నారు. మరికొందరు యువకులు ఎర్రగొండపాలెం, మార్కాపురం, జిల్లా వైద్యశాలల్లో వైద్యులకు, లేక మధ్యవర్తులకు రూ.30వేలకుపైగా మాముళ్లు ఇచ్చి మానసిక, ఇతర దివ్యాంగులుగా సదరం సర్టిఫికెట్లు పొంది అక్రమంగా పింఛన్లు పొందుతున్నారు. అర్హులైన ఏ ఒక్కరికి పింఛన్ అందగా తల్లడిల్లుతున్నారు. మార్కాపురం పట్టణం, రూరల్ గ్రామాలలో 10వేలు మంది పింఛన్‌దారులు ఉన్నారు. పెద్దారవీడు మండలం 19 పంచాయతీలలో 6,046 మంది నెలనెలా పింఛన్‌లు తీసుకుంటున్నారు. వీరిలో సూమారు 20 శాతం అంటే ఇంచుమించు దొంగ పింఛన్లు ఉన్నాయి. ఒక పెద్దారవీడు మండలం 19 పంచాయతీలలో దాదాపు 200 దొంగ పింఛన్లు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో నెలకు సూమారు రూ.2. కోట్లు అనర్హులు మెక్కేస్తున్నారు. అయితే అడ్డుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా యథేచ్ఛగా నిధులు మంజూరు చేస్తున్నారు.

పింఛన్ మంజూరుకు వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోల సర్టిఫికెట్‌తోపాటు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇవ్వాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఆధార్‌లో వయసు మార్చుకున్న అనర్హులు, నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొందినవారి నుంచి రూ.10 వేల తీసుకొని ఈ అడ్డగోలుగా పింఛన్లు మంజూరు చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

# గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది







ఉద్యోగుల సంఘం 60 వసంత వేడుకలు ఒంగోలులో నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో యానాదులు ఎక్కువగా నివశిస్తున్నారన్నారు. గతంలో కులాలు ఉండేవి కావని, అందరూ కలిసి ఉండేవారని, ఇప్పుడు కులాలకతీతంగా అందరూ కలిసి ఉండాలన్నారు. వేటచేసి జీవనం సాగించే యానాదులకు గుర్తింపు కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన వారందరికి పింఛన్లు, ఇంటి స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. పోతురాజు కాలువ వెంట ఉండే గృహాల వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలో వారికి అవసరమైన అన్ని మౌలిక సదు పాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, శంకర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాధరావు, కార్పొరేటర్ నాగ భూషణం, గిరిజన సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు ఉత్తర్వులతో అక్రమ కట్టడం కూల్చివేత





కట్టడాలను కూల్చి వేశారు. అనంతరం ఆ ప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి పొదిలి-ఒంగోలు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సదరు 22.84 ఎకరాల భూమిని కాజేయాలనుకున్న ఆక్రమణదారుల పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవలసినదిగా పొదిలి పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన యెడల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, పొదిలి గ్రామ వీఆర్వోలు, వీఎస్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం





రిటైర్డ్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం సభ్యులను అభినందించారు, అలాగే సమాజ సేవకు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందని,ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రముఖ ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ గారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ హాస్పిటల్ లోని పది విభాగాల మల్టీ స్పెషాలిటీ వైద్య నిపుణులు తమ వైద్య సేవలను అందించారని, 350 మంది వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు పొందారని తెలిపారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం గుంటూరు రోడ్ లోని శ్రీరామ్ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు, పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్, ఎముకల సాంద్రత పరీక్ష, హీమోగ్లోబిన్, థైరాయిడ్, ఈసీజీ గుండె పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి , స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి , సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు, ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్ , ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ జరుషా జాస్మిన్ , చెవి ,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య నిపుణులు డాక్టర్ నడికట్టు మౌనిక రెడ్డి , ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కుమార్ వర్మ, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్, దంత వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ సరయు, ఫిజియోథెరపీ డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ పల్లవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం శాఖ నూతన కార్యదర్శుల ఎన్నిక

### కత్తి సుజాత, చెవూరి లోకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 29)**

మండల పరిధిలోని కరేడు పంచాయతీ రామకృష్ణాపురంలో ఆదివారం సిపిఎం శాఖ మహాసభ జరిగింది.ఈ సభకు కత్తి సుజాత అధ్యక్షత వహించింది. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి జీవీబీ కుమార్, మండల కమిటీ సభ్యులు పొన్నం రామలక్ష్మమ్మ పాల్గొన్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ గిరిజనులు భూమి,నివాస ప్రాంత సమస్యలైన డ్రైనేజీ,సైడ్ కాల్వలు, కరెంటు స్తంభాలు సక్రమంగా లేకపోవడం, లైన్లు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల కార్యదర్శి జీవీబీ కుమార్ పేర్కొన్నారు. తక్షణమే పంచాయతీ, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని పరిష్కరించాలని కోరారు. కొత్తగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల నిర్లక్ష్యం చేయబడుతున్నాయని పేర్కొన్నారు. వీటి పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం చేస్తే రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులను సమీకరించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మండల సిపిఎం నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో కరేడు రామకృష్ణాపురంలో అనేక సమస్యలు పోరాటం చేసి పరిష్కారం చేసుకున్నామని గుర్తు చేశారు. సిపిఎం కృషి వల్లనే గిరిజనులు మెరుగైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.రాబోయే కాలంలో మెరుగైన జీవన విధానం కోసం, సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం సభ్యులు కత్తి జ్ఞానయ్య,కత్తి శివయ్య, నంబూరి నాగమ్మ, ఈసం.సురేంద్ర,చెవూరి. లోకేశ్వరరావు, మాణికల భాస్కరరావు, కత్తి జాలమ్మ, కత్తి వెంకాయమ్మ, కత్తి. చెంచమ్మ, తో పాటు కెవిపిఎస్ గంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి రిపోర్ట్ ను కత్తి. సుజాత ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ చర్చించారు. చివరగా రాబోయే మూడు సంవత్సరాలకు గాను నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. కరేడు రామకృష్ణాపురం నూతన శాఖా కార్యదర్శులు గా కత్తి సుజాత, చేవూరి లోకేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## అరిస్టాటిల్ కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం

సాయం అందజేసిన దళితనేత నీలం నాగేంద్ర



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభకు వచ్చి ప్రమాదవశాత్తు మరణించిన జెట్టి అరిస్టాటిల్ తల్లి కల్పనకి దళితనేత నీలం నాగేంద్రం రూ.25 వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈ నెల 14వ తేదీన ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభకు విచ్చేసి తిరిగి వెళ్తూ ప్రమాదవశాత్తు మరణించాడు. డిగ్రీ చదివిన జెట్టి అరిస్టాటిల్ కందుకూరు శ్రీనగర్‌కు చెందినవాడు. ఇతని తండ్రి సుబ్బారావు చాలా కాలం క్రితం మరణించాడు. పెద్ద కొడుకు ఎడిషన్ నిరుద్యోగి వీరిది చాలా పేద కుటుంబం. సామాజిక చైతన్యం కలిగిన వీరి తండ్రి సుబ్బారావు తన పిల్లలు ఇద్దరికి ఏడిసన్ , అరిస్టాటిల్ అని పేరు పెట్టుకున్నాడు. ఈ నెల 22వ తేదీన ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరిగిన మాలల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభలో దళిత నేత నీలం నాగేంద్రం ప్రకటించిన విధంగా వారం రోజుల తర్వాత కందుకూరు వెళ్లి స్థానిక సామాజిక వేత్త అంబేద్కరిస్ట్ పాలేటి కోటేశ్వరరావు సమక్షంలో రూ.25 వేల ఆర్థిక సాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సామజిక వేత్త పాలేటి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరలోకం కోసం చందాలు ఇస్తున్నారే గాని పక్కింటి పేదవాడు చనిపోతే పట్టించుకోవటం లేదన్నారు. ప్రార్ధనలు సంతాపలే గాని సహాయం చేసే గుణం ఉండటం లేదన్నారు. జాతికోసం ఉద్యమ సమయాల్లో మరణించిన కుటుంబాలని ఆదుకోవాల్సిన బాధ్యత ఉండాలన్నారు. దళిత ఉద్యమంలో చాలామంది సమాజంలో ఆదరణ లేక అనారోగ్యంతో అర్ధంతరంగా చనిపోయారన్నారు. చాలామంది ఆర్థిక సమస్యలతో కుటుంబాలు పోషించుకోలేక ఇళ్ళకే పరిమితం అయ్యారన్నారు. రాజ్యాధికారం అంటూ తల ఒక పార్టీ పెడుతున్నారేగాని అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులకు ముందుకు రావడం లేదన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దార అంజయ్య మాట్లాడుతూ 1997 లో చలో సెక్రటేరియట్ ముట్టడి సందర్భంగా చంద్రబాబు గుర్రాలతో తొక్కించి చంపిన మాల అమరవీరులు గోపతోటి, శేషయ్య కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. మాలమహానాడు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కమిషన్, ఎమ్మెల్సీ పదవులు అనుభవించిన జూపుడి కారం శివాజీ లాంటివారు. ప్రస్తుత తరుణంలో మాలల పక్షాన మాట్లాడకుండా మౌనం వహించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కసుకుర్తి ఆమెన్ రాజు, కాకుమాని, మక్కెన వరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)**

ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కంచర్ల శ్రీనివాసులు, షేక్ ఖాసిం, పూజల సురేష్, తదితరులు ఉన్నారు.

## ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 29)**

మండలంలోని మాదిరెడ్డిపాలెం పాత పంచాయతీ ఆఫీస్ దగ్గర ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమందలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలను ఎయిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో విరివిగా నిర్వహించాలని కోరారు. అందుకు అవసరమైన సహాయ, సహకారాలు తాము అందిస్తామని తెలిపారు. డాక్టర్ పోలూరి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 117 మందికి ఉచితంగా ఓపీ, రక్త పరీక్షలు, బిపి, షుగరు, గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్ పోలూరి బ్రహ్మారెడ్డి, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి నేత జాజం వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 29)**

పామూరు పట్టణ టిడిపి నాయకులు, మాజీ వార్డు సభ్యులు జాజం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చెన్నై అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, పందిటి హరీష్, గాయకవాడ సురేష్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత జాజం వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన పువ్వాడి, బొల్లా



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 29)

పామూరు పట్టణ టిడిపి నాయకులు మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చెన్నై అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఎంపీటీసీ గొల్ల నరసింహారావు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ క్రీడలలో సెలెక్ట్ అయినా కిడ్స్ పాఠశాల విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీ బాయ్స్ హై స్కూల్లో ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించారు. ఈ క్రీడలలో సెలెక్ట్ అయిన మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాల విద్యార్థులు. మాచర్ల అండర్ 17 చెస్ విభాగంలో విద్యార్థులు 1 చంద్ర మహేష్ 2 వేముల ఆనంద్ 3 భార్గవ శ్రీనివాస్ నాయక్. జూనియర్ విభాగం 14 లో 1 తులసీరామ్ 2 పవన్ సాయి రెడ్డి 3 ఈశ్వర్ రేవంత్ సీనియర్ బ్యాట్మెంటన్ 17 విభాగంలో 1 షణ్ముఖ సాయి జూనియర్ విభాగంలో 14 బ్యాట్మెంటన్ 1 చల్లా విజయ్ చక్రవర్తి 2 యశ్వంత్ కుమార్ నియోజకవర్గ స్థాయిలో సెలెక్ట్ అవడం జరిగింది. వీరిని కిడ్స్ పాఠశాల హెచ్ఎం జొన్నలగడ్డ రామకృష్ణ శాస్త్రి, శివ ప్రసాద్, పవన్, పిఈటి రామారావు, ఆనంద్, అభినందించడం జరిగింది.

## అండర్ 14 వాలీబాల్ సెలక్షన్స్‌లో కిడ్స్ విద్యార్థుల ఎంపిక



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29)

మాచర్ల నియోజకవర్గ స్థాయి ఎస్జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కంభంపాడు నిర్వహించిన అండర్ 14 వాలీబాల్ సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన కిడ్స్ పాఠశాల విద్యార్థులు 4 మెంబెర్స్ సెలెక్ట్ అవ్వడం జరిగింది 1 ఎస్కే మన్సూద్, 2 . వెంకట శ్రీ మణికంఠ , 3 ఎస్కే మన్సూర్ , 4 .రవి కిరణ్ సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ పాఠశాల హెచ్ఎం జొన్నలగడ్డ రామకృష్ణ శాస్త్రి , శివ ప్రసాద్, పిఈటిలు రామారావు, ఆనంద్ పాల్గొన్నారు.

## సరైన సమాధానం ఇవ్వనందున తాత్కాలిక కమిటీ పూర్తిస్థాయిలో కమిటీని త్వరలో నియమిస్తాం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

తాము ప్రవేశపెట్టిన 12 ఆరోపణల మీద ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీ సరైన సమాధానం ఇవ్వనందునే ప్రస్తుతం తాత్కాలిక కమిటీ వేస్తున్నట్లు ఆ కమిటీకి అధ్యక్షుడిగా ఆశిస్తున్న సుమన్ ప్రజాపతి తెలిపారు. ఆదివారం సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమ చేసిన ఆరోపణలకు ఏ ఒక్కటికి పాత కమిటీ సమాధానం చెప్పక ఏయో కుంటి సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తాము ఇంతవరకు పాత కమిటీతో ఇసుక ఎత్తిపోయామని అందువలనే వారిని పక్కన పెట్టి నూతన కమిటీ ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధమయ్యామన్నారు. అందుకోసమే జిల్లాలోని కుమ్మరి కులస్తులందరినీ పిలిచి ఈరోజు ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తాత్కాలికంగా ఏడు మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ అక్టోబర్ 20న పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించవద్దు
### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

శ్రీ ఇరుకల ల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వచ్చే భక్తులు ఎలాంటి సౌకర్యాలు కలిగించవద్దని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం శ్రీ ఇరుకల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలకు సంబంధించి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి తనతో పాటు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశానికి హాజరైన శాసనసభ్యులు దేవస్థానం వారు మంగళ వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ ఉత్సవాలకు సంబంధించి తాత్కాలిక కమిటీని నియమించినట్లు శాసనసభ్యులు తెలిపారు. తాత్కాలిక కమిటీ చైర్మన్గా వట్టూరు సురేంద్ర యాదవ్ను నియమిస్తూ అతనితో పాటు కొంతమంది కమిటీ మెంబర్లు కూడా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి మలోల మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆయన అన్నారు. భక్తుల రద్దీనబట్టి క్యూ లైన్లు, చలవ పందేలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సామాన్య భక్తులు కూడా ఇబ్బంది పడకూడదన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, తో పాటు అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, టిడిపి నాయకుడు కమలాకర్ రెడ్డి, కార్పొరేటర్ విజయలక్ష్మి, టిడిపి నాయకులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా జొన్నవాడ కామాక్షమ్మ ఆలయంలో జనసేన నాయకుల నవగ్రహ శాంతి హోమం

**తిరుమలకి డిక్లరేషన్ ఇవ్వమంటే నోటీసులంటూ నాటకాలు**
**చేసే జగన్మోహన్‌రెడ్డి కంటే వేషగాళ్ళెవరున్నారు**
**రాత్రి వేషగాడు నైట్ ఆర్టిస్ట్ ఎవరో**
**కోవూరు నియోజకవర్గం మొత్తం తెలుసు**
**ప్రస్నూ భాయ్ బహుత్ దిన్ హో గయా తుమే దేఖ్ కె**
**నామ్ యాద్ హైనా జనసేన పార్టీ జనసేన పవన్ కళ్యాన్ ఫాలోయర్ కిషోర్ గునుకుల**
**ప్రశాంతమ్మ ఎమ్మెల్యే అయిన తర్వాత కోవూరు అంతా ప్రశాంతంగా ఉంది**
**క్లీన్ కోవూరుగా చేస్తానంటున్నారు చేసి తీరుతారు**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రమైన అయిందంటూ 11 రోజులు పశ్చాత్తాప దీక్ష చేస్తున్న పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు ఏపీ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జొన్నవాడ కామాక్షమ్మ దేవస్థానం నందు జనసేన నాయకులు జరిగిన అపవిత్రం తాలూకు కీడు ప్రజలకు తగలకూడదని నవగ్రహ శాంతి నిర్వహించారు. కార్యక్రమం గూర్చి కిషోర్ గునుకుల మాట్లాడుతూ నీవు ఏ మతస్థుడు అయినా పర్వాలేదు . తిరుమల దేవుడి మీద నమ్మకాన్ని కలిగి ఉండాలని డిక్లరేషన్ ఇచ్చి నడిచి పొమ్మంటే నడిచిపోవడం ఇష్టం లేదో, మరి డిక్లరేషన్ నచ్చలేదో, జగన్ మోహన్‌రెడ్డి తిరుపతికి వెళ్లలేదు. మొదటినుంచి ఆయనకి తిరుమల అన్నా హిందూ దేవాలయాల అన్నా ఒకింత వెనకడుగు వేస్తారు. నిన్నటి రోజున వైసీపీ నాయకులంతా కలిసి చేసిన పూజలు హిందూ ధర్మాన్ని కాపాడాలని అయితే అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా అదే కోరుకుంటున్నారు. తప్పు అయిందని వైసీపీ నాయకులు ఒప్పుకోవాలి. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని కాపాడండి పవన్ కళ్యాణ్ చేస్తున్న దీక్షకు అందరూ మద్దతు పలికారు. మౌనాన్ని వీడి హిందూ ధర్మాన్ని కాపాడవలసిందిగా బయటికొచ్చి మద్దతు ఇస్తూ మాట్లాడుతున్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి చాలా రోజుల తర్వాత కోవూరు నియోజకవర్గంలో కనబడ్డారు. తనది కాని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్ని రోజులు ఉన్నా ఏమీ చేరలేకపోయారని ప్రజలు తరిమేసారు. ఆడవారి వయసు తేడా లేకుండా నోటికి వచ్చినట్టు ప్రవర్తించే తీరు మాట్లాడే విధానం ప్రజలకు నచ్చక తరిమి కొట్టినా కూడా ఇంకా ఇక్కడిక్కడే తిరుగుతున్నాడు. ఆయనకు నా సలహా కోవూరు నియోజకవర్గాన్ని వదిలేయండి వయసు మళ్లింది రాజకీయాలకు దూరంగా ఉండండి. కొవ్వూరు అంతా ప్రశాంతంగా ఉంది ఎక్కడ గ్రావెల్, ఇసుక దొంగతనాలు లేవు.. భూ దోపిడి,ఆక్రమణలు లేవు పెత్తందారుల బెదిరింపులు లేకుండా సజావుగా సాగుతున్న కోవూరు నియోజకవర్గం క్లీన్ కోవూరుగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి మా ప్రశాంతమ్మ గారు చేస్తానన్నారు చేస్తారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం లో జరిగిన అపవిత్రం తాలూకు కీడు ప్రజలకు అంటకుండా పవన్ కళ్యాణ్ గారు 11 రోజులు దీక్ష చేస్తున్నారు దానికి మద్దతుగా వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో ఇక్కడ జనసేన నాయకులు అంతా నవగ్రహ శాంతి హోమం చేసి సుభిక్షమైన పరిపాలన అందే విధంగా ప్రార్థిస్తున్నామన్నారు.



## ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిమలను ఏర్పాటు జరగాలి

### మాజీ ఎంపీ నెలవల



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 29)

ప్రతి గ్రామ పంచాయితీ దళిత వాడల్లో మన జాతి నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిమలను ఏర్పాటు జరగాలని మాజీ ఎంపీ, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సూచించారు. దొరవారి సత్రం మండల కేంద్రంలో ఏకొల్లు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆదివారం ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా వేదమంత్రాలతో భూమి పూజ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నెలవల సుబ్రహ్మణ్యం, మండల పార్టీ కన్వీనర్ వేముసాని శ్రీనివాసులు నాయుడుని శాలువా పూ లమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జాతి జాగృతి కోసం, దళిత ప్రజల ఆర్థిక ప్రగతి కోసం, అహర్నిశలు కృషి కృషిచేసి అమరుడైన బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు మండల కేంద్రంలో జరపడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను ఈరోజు పడిన పునాది త్వరితగతిన పూర్తి చేసుకొని విగ్రహ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని వాడవాడలా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆయా గ్రామాల దళిత నాయకులు ముందుకు రావాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాణ సారథి కానే కాకుండా, ఆయన జాతి అభివృద్ధికి రాజ్యాంగం లో ఎన్నో చట్టాలను చేశారని గుర్తు చేశారు. విగ్రహ నిర్మాణానికి ముందుకు వచ్చినఏకొల్లు దళిత నాయకుల, విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు యాగాని.మల్లికార్జున్ రావు, బందిల ఉదయ్ కుమార్, యాగాని ఆదిముని, ఆవుల అనిల్ కుమార్, యాగాని కృష్ణమూర్తి, బందిలి రాఘవయ్య బందిల మోహన్, బందిల. శంకర్, డి ఈ బదిల రమణయ్య, రామకృష్ణయ్య, మునిశేఖర్ బాబు, బందిల త్యాగరాజు, వాటంభేటీ ప్రతాప్, బందిలి శంకర్, లతో పాటు ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకుడు ఎస్.కె షబ్బీర్, శ్రీహరి రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘాల నాయకులు ఎర్రబోతు.సుబ్రహ్మణ్యం, వెంకట కృష్ణయ్య, బీఎస్పీ నాయకులు కెవి కృష్ణయ్య, శాసనసభ్యురాలు భర్త పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై బర్రె, దూడ మృత్యువాత

(షణ్ముఖ వెలుగు, చేజర్ల రిపోర్టర్, సెప్టెంబర్ 29)



మండలంలోని మడపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి బర్రె వధుడ మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన ఈగ వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి చెందిన ఈ రెండు పొలంలో మేతకు వెళ్లి ఎల్ డి లైన్ తెగి నేలపై పడి ఉన్న విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. పాలు ఇస్తున్న బర్రె చనిపోవడంతో రైతు వెంకటేశులు తీవ్ర ఆవేదన చెందారు. తనకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

# మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లుతో గుండె సంబంధిత సమస్యలు

## జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

జిల్లా పోలీస్ శాఖ, అపోలో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కేవీఆర్ జంక్షన్ నుండి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి, స్వయంగా పరీక్షలు యస్పీ చేయించుకున్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లచే పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది ఆరోగ్య



సంరక్షణలో భాగంగా ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మన హృదయ శ్రేయస్సే మనకు దీర్ఘాయుష్షు- ప్రతీ ఒక్కరూ ఎక్కువ కాలం జీవించాలంటే 'గుండె' పదిలంగా ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మృతికి దారితీసే ముఖ్యమైన కారణాల్లో హృదయ సంబంధిత వ్యాధులు ఒకటని, ఇటీవల కాలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుందన్నారు. గుండె ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు. హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొని అపోలో అందించిన ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన అపోలో వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పితో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్), సీహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి, శ్రీనివాసరావు, హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి, సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ విజ్ఞ చరణ్, కార్డియాలజిస్టులు డాక్టర్ షర్మిలి, డాక్టర్ నాగభూషణం, ఇతర వైద్య సిబ్బంది, టౌన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వర రావు, హెచ్‌జీ డీఎస్పీ శంకురయ్య, ఎస్బీ-సీఐ వెంకటేశ్వరరావు, పోలీసు యూనిట్ డాక్టర్ అఖిలేష్, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ డీటీసీ థామస్ రెడ్డి, దర్గామిట్ట, సీఐ రోశయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు యం.ప్రసాద్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎవరికీ అధికారం లేదు

### బైలా ప్రకారం ఎన్నికలు
### తమపై ఆరోపణలు చేయడం సమంజసం కాదు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

కొత్త కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎవరుకు అధికారం లేదని బైలా ప్రకారం సొసైటీ యాక్ట్ నిబంధనలతో తమ కమిటీ కొనసాగుతుందని ఈ కళ్యాణ మండపానికి ప్రస్తుత అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆర్ఎస్ నరసయ్య, ప్రధాన కార్యదర్శి పెళ్లూరు శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ మేరకు కళ్యాణ మండపంలో సమావేశం ముగిసిన తర్వాత వారు విలేకరులతో మాట్లాడారు. తమపై నిందారోపణలు చేయడం సబబు కాదన్నారు వారు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే తాము కళ్యాణ మండపానికి రావటం జరిగిందన్నారు. 2015లో ప్రారంభమైన ఈ కళ్యాణ మండపంకి తమ శక్తి మేర ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కళ్యాణ మండపం అభివృద్ధికి దాతల కృషి కూడా ఎంతో ఉందన్నారు.

## 7 మంది మట్కా రాయుళ్లు అరెస్ట్ అదుపులోకి తీసుకున్న ఎస్ఐ నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 29)

కంభం పట్టణంలో మట్కా ఆడుతున్న 7 మందిని కంభం ఎస్ఐ నరసింహారావు ఆదివారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే కంభం పట్టణంలోని స్థానిక కందులాపురం సెంటర్‌లో మట్కా ఆడుతున్న 7 మందిని ఎస్ఐ నరసింహారావు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.5760 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ -టీచింగ్ అసోసియేషన్ నూతనకార్య వర్గసభ్యుల ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)

నూతనంగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ -టీచింగ్ అసోసియేషన్ జి.సి.యన్.టి.ఎ ఏర్పాటు నిమిత్తం ఈ నెల 29వ తేదీన ఒంగోలులోని ఏనుగు చెట్టు వద్ద (ప్రమీల విడిది ఇల్లు) అను మిని ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ -టీచింగ్ సిబ్బందికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా డాక్టర్. ఎన్. ఏడుకొండలు, గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా వారు, డాక్టర్. ఎన్. తిరుపతిస్వామి, గవర్నమెంట్ కాలేజ్ గజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా వారు వ్యవహరించియున్నారు. అందులో భాగంగా గవర్నమెంట్ కాలేజ్ నాన్ -టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని ఏకగ్రీవంగా ఈక్రింది సభ్యులను వివిధ హొదాలలో ఎన్నుకున్నారు. దిగువ ఎన్నుకోబడిన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజ్ నాన్ -టీచింగ్ అసోసియేషన్ బాధ్యులు వారి హొదాలో సంఘ రాజ్యంగ బద్ద నియమం ప్రకారం అక్టోబర్ 2024- నుంచి అక్టోబర్ 2027 వరకుకొనసాగుతారు అని వెల్లడించారు. ప్రెసిడెంట్ గా రాంబాబు, జనరల్ సెక్రటరీ పైడి రమేష్, వైస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసరావు, కె సులక్షణ, ట్రెజరర్ కె సుశీల, అసోసియేట్ ప్రెసిడెంట్ జి ప్రభాకరరావు, ఉమెన్ సెక్రటరీ సిహెచ్ తేరేజారాణి, జాయింట్ సెక్రెటరి యన్ శ్రీనివాసులు, బి సునీత, వి విజయ్, ఈసి మెంబర్స్ యస్.కె. భాషా, పి. కాశమ్మ, బి మోజెస్, టి ధనలక్ష్మి, జె నాగరాజులు ఎన్నుకోబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోధనేతర సిబ్బంది అందరి మధ్య ఐక్యత, సహకారం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తామని నాన్ -టీచింగ్ సిబ్బంది యొక్క హక్కులు, సంక్షేమం , వృత్తి పరమైన అభివృద్ధి కోసం పోరాడతమని పత్రికా ముఖంగా తెలియపరుస్తూ ప్రభుత్వ కళాశాలలో పని చేయుచున్న నాన్ -టీచింగ్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్రిక్త వాతావరణ మధ్య వాదోపవాదాలతో కుమ్మర్ల ఆత్మీయ సమావేశం

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారన్న ఆలోచనతో ఐదో పట్టణ పోలీస్ బందోబస్తు
నూతన కార్యవర్గాన్ని తాత్కాలికంగా ప్రకటించిన కొత్త కమిటీ
కొత్త కమిటీని ప్రకటిస్తామని చెప్పిన వ్యతిరేక వర్గం
జిల్లా నుంచి వందల సంఖ్యలో పాల్గొన్న కుమ్మరి కులస్తులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)

ఉద్రిక్త వాతావరణంలో వాదోప వాదాల మధ్య కుమ్మరి ఆత్మీయ సమావేశం శాలివాహన సంక్షేమ భవనం, కొత్తూరు, అంబాపురం నందు ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశానికి పాత కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నూతన కమిటీకి ఆశపడుతున్న ఆశావాహనులు హాజరయ్యారు. అసలు విషయానికి వస్తే 2017వ సంవత్సరంలో కుమ్మర కులస్తులు అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని కొత్తూరు, అంబాపురం వద్ద ఒక ఎకరా స్థలం కేటాయించారు. ఆ స్థలంలో 11 రూములతో ఒక కళ్యాణ మండపాన్ని నిర్మించారు. ఆ భవనాన్ని 2015లో ప్రారంభించారు. అప్పట్లో సొసైటీ ఆక్ట్ బైలా ప్రకారం సభ్యత్వం చేర్చుకునేందుకు పదివేల రూపాయలు కార్యవర్గంలో ఓటు వేసేందుకు 20,000 కట్టించుకొని ఒక యాక్ట్ ఉన్న ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ కమిటీకి అధ్యక్షుడిగా ఆర్ఎస్ నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా పెళ్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నడుస్తోంది. కానీ ఈ కళ్యాణ మండపం కళ్యాణలకు ఇతర కార్యక్రమాలకు అద్దెలకు ఇచ్చేవారు. అంతేకాక కుమ్మరి కులస్తులకు నిరుపేదలైన కుమ్మరి పేద విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు వచ్చే అద్దెల మీద చేపట్టేవారు. అయితే ఈ కళ్యాణ మండపం. కమిటీ ఆంధ్ర ప్రదేశ్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఈ కమిటీకి ఇతర రాష్ట్రాలతో కూడా సంబంధాలు ఉన్నాయి. దాని ద్వారా ఈ సంక్షేమ భవనం నిధులు సేకరించి ఖర్చు పెట్టేవారు. ఈ కమిటీలోనే ఉన్నవారు కొంతమంది వేరే వివిధ కమిటీల పేరు పెట్టుకొని ప్రస్తుతం ఉన్న ప్రస్తుతం ఉన్న కమిటీ పై అవినీతి ఆరోపణలు గుర్తించారు. పాత ఉన్న కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేసుకునేందుకు జిల్లా కుమ్మరి కులస్తుల అందరిని పిలిచి ఈరోజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మయే సమావేశంలో పాత కమిటీ వారు, ప్రస్తుతం కొత్తగా కమిటీ కోరుకునేవారు ఇరువురు రావడంతో ఉద్రిక్త వాతావరణం లో ఈ ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశం జరిగేంతవరకు కూడా ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయని సమావేశానికి హాజరైన కుమ్మరి కులస్తులు ఆందోళన చెందారు. ఎట్టకేలకు కొత్తగా కమిటీ కోరుకునేవారు పాత కమిటీపై 12 ఆరోపణలు చేయగా, పాత కమిటీ వారు వారికి వివరణ ఇవ్వగా, సరిపోకపోవడంతో కొత్త కమిటీగా కోరుకునేవారు తాత్కాలికంగా ఏడు మందితో కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై అక్టోబర్ 20నపూర్తిస్థాయి సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇప్పుడు నూతన కమిటీకి సారథ్యంగా సుమన్ ప్రజాపతి, బి ఆదిశేషయ్య నేతృత్వం వహిస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా సజావుగా ముగియడంతో హాజరైన కుమ్మరస్తులందరూ ఊపిరి పీల్చుకున్నారు

## గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 29)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి .కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లిచదవడం - మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 16 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదవడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందనీ తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయానికి పంపించడం వల్ల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు డి .కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎంసి యారవ



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 29)

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ కార్యనిర్వాహణాధికారి గిరిబాబు ,నరసింహ బాబు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొమ్మినేని వెంకట్రావు, భక్తులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లోటున్నా అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కొరత లేదు



పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసి
ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయండి
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు, పాలకొల్లు, సెప్టెంబర్ 29)

రాష్ట్ర బడ్జెట్ లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ అన్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో స్థానిక ఎమ్మెల్యే, జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుతో కలిసి పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్,హిందూ స్మశాన వాటిక ( కైలాస వనం), డంపింగ్ యార్డు, డాక్టరు ఏపిజే అబ్దుల్ కలామ్ హెల్త్ పార్క్, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, బొండాడ వెంకటరాజు గుప్తా ఎన్టీఆర్ కళాక్షేత్రం, అన్న క్యాంటీన్,యన్టీఆర్ టిడ్కో ఇండ్ల సముదాయాన్ని మంత్రులు పరిశీలించారు. పాలకొల్లు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులను మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష జరిపారు.. గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పెండింగ్‌లోనే ఉన్నట్లు అధికారులు వివరించారు. ప్రధానంగా టిడ్కో ఇళ్ల వద్ద అవసరమైన మౌళిక వసతులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు..పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, మునిసిపల్ కమీషనరు బి.విజయ సారథి, నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి, ఉన్నమట్ల కబర్ధి,బోనం నాని , టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 29)
కనిగిరి స్థానిక టౌన్ యందు మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ కనిగిరి టౌన్ మండల అధ్యక్షులు మాసిపోగు బాబు మాదిగ గుంటూరు కిరణ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ , కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ మాదిగ ,ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఆయన జయంతిని వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజు మరణించెనొకతార రాలిపోయె, సుకవి మరణించెనొకతార గగనమెక్కె...రాజు జీవించు రాతి విగ్రహములయందు, సుకవి జీవించు ప్రజల నాల్కలయందు" సత్కవులయొక్క గొప్పదనాన్ని మహాకవి ఎంత చక్కగా వర్ణించారో చూసారా...అల్పాక్షరాలతో అనల్పార్ధాలను వ్యక్తం చెయ్యడం ఒక్క జాషువాకే సాధ్యం. ఈ మహనీయుడు రాసిన ఒక వాక్యం ఈ సందర్భంగా మీతో పంచుకుంటున్నాను. సత్యహరిస్చంద్ర నాటకం లో "ఇట అస్పృశ్యత సంచరించుటకు తావే లేదు" అనే వాక్యం కాటిసీను ఘట్టం లో వాడబడింది. దీని అర్ధమేంటంటే....కులాలు,మతాలు అంటూ కొట్టుకుపోతున్న పిచ్చివాల్లం మనం.....మన పుట్టుక ఒక మైలు...చావొక మైలు...మైలుతో పుట్టి..మైలుతో పోయే మనకెందుకురా ఈ అంటరానితనం.....ఈ భూమ్మీద అంటరానితనం లేనిది ఒకే ఒక్క చోటు..అది ఒక్క శ్మశానమే. ఇక్కడ రాజు..పేద... అగ్రకులం.. ఉగ్రకులం.. అనగారినకులం...ఇవేమీ ఉండవు...ఇక్కడంతా ఒక్కటేరా....అన్నది కవి భావం. ఒక్క మాటలో జీవిత సారాంశాన్ని ఎంత చక్కగా వ్యక్తపరిచారో చూసారా ఈ మహనీయుడు.

అలాగే ఇదే నాటకం లో..."ఇచ్చోటనే" అంటూ ఒక పద్యం..."ఎన్నో ఏళ్ళు గతించిపోయినవి" అంటూ మరొక పద్యం...వీటిగురించి వర్ణించడానికి మాటలు చాలవు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు దాసు మాదిగ వెలిగండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ పల్లె మండల అధ్యక్షులు సుధీర్ మాదిగ గంగవరపు రోజెస్ మాదిగ కొండయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిపైకి ఒరిగిన 220/11 కెవి విద్యుత్ స్థంభం భయాందోళనలో ప్రజలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 29)
మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ నగర్ గోపాల్ రైస్ మిల్ పరిసర ప్రాంతంలో గత కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభం వరిగీ ప్రమాద స్థితిలో ఉన్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తూ తాత్కాలిక మరమ్మత్తులతో కాలయాపన చేస్తున్న విద్యుత్ అధికారులు వర్షాకాల సమయంలో స్తంభం ఒరిగినందువల్ల విద్యుత్ వైర్లు షార్ట్ అయ్యి మంటలు చెల రేగుతున్నందువల్ల చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు నిద్రమత్తు వీడి పాత విద్యుత్ స్తంభానికి బదులుగా నూతన స్తంభాన్ని నిర్మించి సరి చేయవలెనని చుట్టు ప్రక్కల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో ఉంచడమే వివేకానంద లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 29)
విద్యాసంస్థలో లోపాలను అధిగమించి విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో ఉంచడమే వివేకానంద లక్ష్యం అని డైరక్టర్ వై వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పొదిలి లోని స్థానిక శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కళాశాల యాజమాన్యం కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరావులు పాల్గొని కళాశాల అభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మాలో వున్న లోపాలను కూడా తెలియచేసి సర్దిద్దుకువడానికి సహకరించాలని కోరారు. అనంతరం ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కలిపి శాలువా కప్పి, మెడల్, సర్టిఫికెట్‌తో ఘనంగా సత్కరించారు. అనంతరం సబ్జెక్టులవారీగా అధ్యాపకుల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వారి పిల్లల మార్కులను తెలుసుకునేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపాళ్ళు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది.. తక్షణ మరమ్మత్తులు అవసరం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 29)
కనిగిరి బి సిఎస్ పురం రోడ్ నందు చాకిరాల వాగుపై 1985 లో బ్రిడ్జి నిర్మించటం జరిగింది. ఇటీవల కాలంలో బ్రిడ్జిపైనున్న రోడ్డుపై భాగంలో అరడుగు లోతున గుంతలు ఏర్పడి ఇనుప సువ్వలు బయటపడినాయి. ద్విచక్ర వాహనదారులు ఎవరైనా ఈ గుంతలను దగ్గరకు వచ్చేంత వరకు గమనించడం సాధ్యం కాదు. పగలైనా రాత్రి అయినా వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం తథ్యం. కనుక తక్షణమే ఆర్ అండ్ బి వారు బ్రిడ్జి పైనున్న రోడ్డుకు మరమ్మత్తులు చేసి, గుంతలను పూడ్చివేయవలెనని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుతున్నారు.

## నూకసానిని కలిసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)
కావలి జవహర్ భారతి నుంచి విద్యాభ్యాసం ప్రారంభించి, విద్యార్థి దశ నుంచే ఉద్యమంలో పాల్గొని ఎన్నో సమస్యలను ఎదుర్కొని, అంబేద్కర్, పులే ఆశయాలతో ముందుకు పోతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ, జెడ్పీ చైర్మన్‌గా జిల్లాలో ఎన్నో సమస్యలు పరస్కరించి, ఇప్పుడు రాష్ట్ర పర్యటక శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీకి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి, రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# హాస్యం మానవ జీవితానికి టానిక్‌లా పనిచేస్తుంది

### ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)
హాస్యం మానవ జీవితానికి టానిక్‌లా పనిచేస్తుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాలులో జరిగిన కార్యక్రమంలో తెలుగు సాహిత్యంలో హాస్యం అన్న అంశంపై ప్రసంగించారు. సభకు కృష్ణాపట్నం ఎ.పి. జెన్‌కో డి.ఎస్.పి. కొల్లూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిధులుగా పద్యకళా పరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్, వర్ధమాన సమాజం కార్యదర్శి మజ్జిగ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు. భారతీయ భాషల్లో తెలుగు సాహిత్యంలో హాస్యం పండించిన రచయితలు అనేకం మంది ఉన్నారని పొన్నూరు వెంకట శ్రీనివాసులు తెలిపారు. తెలుగు సాహిత్యంలోని అనేక ప్రక్రియలలో హాస్య, వ్యంగ్య కవితలు, పద్యాలు వినిపించారు. హాస్యం వల్ల బిపిలు, షుగర్ లాంటివి మనదరిదాపులకు రావన్నారు. చేతన కార్యదర్శి వై.శేషగిరీశమ్, కార్యవర్గ సభ్యుడు, వీ.ఆర్. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో వక్త శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రపంచ తెలుగు సమాఖ్య రీజినల్ కోఆర్డినేటర్ నలుబోలు బలరామయ్య నాయుడు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎ. జయప్రకాష్, బాలభవన్ డైరెక్టర్ జి.సుభద్రాదేవి, కవి రాచపాలెం రఘు, వై.విశ్వనాథం, చేజర్ల వినయ, పి.వి.సుబ్రమణ్యం, బృందావనరావు, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు

### డీఎస్పీ యు నాగరాజు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 29)
మార్కాపురం పలు ప్రధాన రహదారులలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి వీధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్, పోలీస్ సిబ్బంది తగు చర్యలు చేపట్టారు.రోడ్లపైన ఉన్న ద్విచక్ర వాహనాలు కానీ ఇతర తోపుడు బండ్లు ఉన్న తీసివేయాలని హెచ్చరికలు జారీ చేస్తూ ట్రాఫిక్ సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ఎస్సై సైదు బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కోయిలంపాడు సర్పంచ్ బుజ్జి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 29)
సిఎస్‌పురం మండలం కోయిలంపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ బుజ్జి వరి కుంటపాడు మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న షాబుద్దీన్ ఆదివారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా షాబుద్దీన్ అల్లుడు సద్దాం కోడలు షబానా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు సన్మానం




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 29)
కనిగిరి ఆర్డీఓగా విశిష్ట సేవలందించి మంచికి మారుపేరుగా నిలిచి బదిలీపై కడప జిల్లాకు వెళ్తున్న పాలపర్తి జాన్ ఇర్విన్‌ను కనిగిరి దుర్గం బాప్టిస్టు చర్చి కమిటీ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం జరిగింది. ప్రభువు దినం సందర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్ యువతకి మంచి సందేశం ఇచ్చారు నమ్ముకొని కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఇన్స్పిరేషన్,స్పిరుచ్యువల్ గా ఎదగాలనియువతకి పలుఅంశాలు తెలిపారు. అనంతరం ఆర్డీఓ జాన్ ఇర్విన్ గారిని కమిటి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జి.విద్యాసాగర్ సెక్రటరీ టి. సర్వోన్నత కుమార్, సంఘకాపరి డా:వి. ప్రభు మనోహర్ దాస్,వై.రూప్ కుమార్,జి. అశోక్ బాబు, జి. సదానందం,టి. రాజేంద్ర,వై.వెస్లీ స్టాండింగ్ కమిటీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# నూకసాని బాలాజీ, దామచర్ల సత్యలను కలిసిన గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 29)**
ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలను పెద్ద దోర్నాల కూటమి నాయకులు కలిసారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవులలో ప్రకాశం జిల్లాలో కీలకమైన ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ,మరియు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలకు రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు పెద్ద దోర్నాల మండలంలోని కూటమి నాయకులు టిఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి,షేక్ మాబు,వెంకటేశ్వర్లు (చంటి),వల్లభనేని కాశయ్య (లాయర్),దొడ్డ శేషాద్రి,వెన్నా గురవారెడ్డి,తంగిరాల మధుసూదన్ రెడ్డి,కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్,కర్రావుల రాజేంద్ర,గాలి తాతిరెడ్డి,ఈదర మల్లయ్య, ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందరు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలమాలవేసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి సమస్యకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చొరవతో పరిష్కారం




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 29)**
కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో పాత శివాలయం ఎదురుగా ఉన్న రహదారి, లాడే సాహెబ్ వీధి వరకు కొనసాగుతుంది. ఈ రెండు వీధులను కలిపే ఈ రహదారి ఆక్రమణలకు గురి కావడంతో స్థానికులు మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆదివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి రహదారిని పరిశీలించి రహదారి ఆక్రమణలను, వ్యర్థాలను, రాళ్లను తొలగించి రాకపోకలు సాగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఈ రహదారి ఆక్రమణలకు గురికావడంతో రాకపోకలు సాగించేందుకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఫిర్యాదుతో రహదారి ఆక్రమణలను తొలగించి రామాలయం వీధి నుండి లాడే సాహెబ్ వీధికి రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీలో చేరిన వైసీపీ జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి నాయబ్ రసూల్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)**
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 31వ డివిజన్, టైలర్స్ కాలనీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి నాయబ్ రసూల్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం. అందరికి ఆహ్వానం పలుకుతున్నా రండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నాకు ఓటు వేయని వారు, నాకు వ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి. నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు పల్నాటి మస్తాన్ నాయుడు,ఖాదర్ భాషా టి.వి.ఎస్. కమల్, రెహ్మత్, సతీష్, కమాలుద్దీన్, సత్తాజ్, మస్తాన్, ఖాజా, హనీఫ్, కరీమ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఇంజనీరింగ్ కళాశాలలో డేవాప్స్ పై వర్క్ షాప్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 29)**






స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మేషన్ లెర్నింగ్,3 వ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వారం రోజులు పాటు డేవోప్స్ పై వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వర్క్ షాపునకు రిసోర్స్ పర్సన్స్ గా పి. గగన్ కుమార్,సి. హెచ్.తేజ,పి. రామ్ కుమార్, పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గితబ్బు, జెన్కిన్స్, డాకర్, స్ప్లంక్, పై వర్క్ షాప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్సి విభాగపు అధిపతి డాక్టర్ జె.వి. అనిల్ కుమార్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అధిపతి ఏ అమృతవల్లి గార్లు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ విద్యార్థిని విద్యార్థులకు డేవాప్స్ వర్క్ షాప్ నిర్వహించామని, అలానే సాఫ్ట్వేర్ ఉద్యోగం పొందుటకు కావలసిన స్కిల్స్ నేర్పించామని తెలిపారు. వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, సిఎస్సి, ఆర్టిపిసిఎల్ ఇంటిలిజెన్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ సూర్యతేజ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. ఈ నెల 30వ తేదీ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం పై గౌడ సంఘ నేతల కృతజ్ఞతలు

### గౌడ సంఘం జిల్లా నేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)**
కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించడం ఎంతో హర్షనీయమని గౌడ సంఘం నేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని కిలారి తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో ఆదివారం గౌడ సంఘం నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుకు గురయ్యారని వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సమచితమైన నిర్ణయం తీసుకున్నారని కొనికూడారు. కల్లుగీత కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గౌడ సంఘం నేతలు జానా రామచంద్రయ్య గౌడ్, వెంపులూరు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ మద్యం షాపులను గౌడ కులస్తులకు కేటాయించడం వల్ల ఆర్థికంగా నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు. అనంతరం గౌడ కులస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్, కేఎన్ఆర్ గ్రూప్ అధినేత కుడుముల నాగేశ్వరరావుగౌడ్, కోసూరు కేశవులు, నాశన మల్లికార్జున గౌడ్, కోవూరు సుబ్బారావు గౌడ్, మారుబోయిన జనార్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 29)**
మండలంలోని సీతారాంపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ తుఫాను వరద బాధితుల సహార్థం రూ.1,01,000లు విరాళాలు వసూలు చేసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి,, సుమిత్రా తిరుపతిరెడ్డి , సీతారాంపురం గ్రామ తెలుగుదేశం నాయకులు, కుటా గుండ్ల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వరుసగా మూడోసారి నేషనల్ లెవెల్ అవార్డు సాధించిన చేజర్ల డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 29)**
ఆదివారం 29 వ తేదీ కాకినాడ న్యూ సెంచరీ స్కూల్లో క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళా పోటీలో నెల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ చేజర్లలో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్న కలువాయి మండలం కుల్లూరు గ్రామస్తుడు.కళామతల్లి ముద్దుబిడ్డ తోట కిషోర్ కుమార్ విజయం సాధించారు. ఈయన నైపుణ్యానికి క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ వారు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈయన 2022,2023,2024 వరుసగా మూడేళ్లు జాతీయ స్థాయి అవార్డులు సాధించడం విశేషం. ఈయన చిన్నతనం నుంచి చిత్రకళే ప్రాణంగా ఎన్నో చిత్రాలు గీస్తూ ఎన్నో బహుమతులు అందుకున్నారు.ఈయనకు మూడోసారి జాతీయ స్థాయిలో సన్మానం లభించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com